విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

మంగళవారం 03 జూన్ 2025 8 పేజీలు

గూడు కోసం..పేదల గోడు

- ప్రభుత్వానికి వినపడటం లేదా..
- మాట ఇచ్చి మరిచారా...
- సొంతింటి కోసం నినదించిన పేద గొంతుకలు
- మండుటెండను సైతం లెక్కచేయకుండా ధర్నా
- పేదలకు గూడు కల్పించేంత వరకు పోరాటం
- మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

విశాలాంధ్ర - చీరాల : పేదలు గూడు కోసం పెడుతున్న గోడు వినిపించటం లేదా అంటూ సీపీఐ ఆద్వర్యంలో పేదలు బిగ్గరగా నినదించారు. ఎన్నికల సమయంలో స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు ఇస్తామని చెప్పిన మాటలు మరిచారా నాయకులారా అంటూ పేదలు సీపీఐ జెండాలు చేతపూని సోమవారం ధర్నా చేశారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామలు అమలు చేయాలని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మండుటెండలను లెక్క చేయకుండా గూడు కోసం పేదలు రోడ్డు ఎక్కి నినదించి ర్యాలీలు చేసి తహశీల్థారు కార్యాలయం వద్ద ధర్నాలు చేశారు. చీరాల ఏఐటీయూసి కార్యాలయం నుండి చీరాల మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుపేదల ఇంటి స్థలాలను పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే వాగ్ధానానికి కట్టుబడి ఉన్నాని చెప్పి సంవత్సరం గడుస్తున్నా..నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణాన్ని చేపట్ట లేదన్నారు.గత వైకాపా ప్రభుత్వంలో పట్టణాల్లో ఒక సెంటు, పల్లెల్లో - మిగతా 7 లో

పీజీఆర్ఎస్‌పై ఆడిట్ చేయాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పీజీఆర్ఎస్‌పై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల రూపంలో కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 142 అర్జీలు నమోదయ్యాయి.తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారమైతే అర్జీదారులకు లిఖిత పూర్వకంగా ధృవీకరణ పత్రాలను ఇవ్వాలన్నారు. తెలుగు భాషలోనే వాటిని జారీ చేయాలన్నారు. పరిష్కారమైన వాటిని నిబంధన ప్రకారం ఫోటోలతో అప్లోడ్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ - మిగతా 7 లో

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు 2 లో..

డీసీఎంఎస్ చైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఒంగోలులోని డీసీఎంఎస్ కార్యాలయం నందు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి ఇచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ అధికారులు ఎన్ ఇందిర దేవి డిస్టిక్ కోఆపరేటివ్ ఆఫీసర్. జె రామ చంద్రనాధ్ సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినోత్సవానికి.. తరలి రావాలి : కోన 3 లో..

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటమే

- పేదలందరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు
- గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి
- ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి
- సూపర్ -6 పథకాలను వెంటనే అమలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నగరంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తానన్న మాటలు నిలబెట్టుకోవాలని. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాల అయిన ప్రజల సంక్షేమ మర్చిపోయి బడా కార్పోరేటర్లకు అనుగుణంగా వారి ఖజానాలు నింపే విధంగా పరిపాలన సాగిస్తున్నారని, అమ్మ ఒడి,తల్లికి వందనం వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు, మహిళలకు ఉచిన బస్సు, మహిళకు 1500, ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, రైతుకు పెట్టుబడి సహాయం 20వేలు వంటి సూపర్ 6పథకాలను వెంటనే అమలుపరిచేలా తగు చర్యలు తీసుకోవాలని అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు భూమి ఇచ్చి గృహ నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని లేని పక్షాన ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు నాటి పేదల పక్షాన నిలబడి పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి మండల తహసీల్దార్‌ల ద్వారా వినతి పత్రాలు పంపిస్తున్నామని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్.నారాయణ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేదో వాడి ఇంటి కల కలగానే మిగిలిపోయిందని గత ప్రభుత్వం అగ్రహారం దగ్గర ఇచ్చిన పట్టాలకు - మిగతా 7 లో

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి అనేక వాగ్దానాలు చేశారు వాటిని అమలు పరచడంలో జాప్యం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నదని పదేపదే చెబుతున్నారు. అపార అనుభవం ఉన్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఎన్నికల ముందు ఉన్న ఆర్థిక పరిస్థితి తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల స్థలాల నిర్మాణం చేపట్టిందని వాటిల్లో 50 శాతం కూడా పూర్తి కాలేదని, ఆగిపోయిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో ఇచ్చిన హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని, సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, యర్రగొండపాలెం మండల సహాయ కార్యదర్శి నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం టు ఒంగోలుకు బస్సు ఏర్పాటుకు ఎమ్మెల్యే తాటిపర్తి కృషి

కృతజ్ఞతలు తెలిపిన సయ్యద్ జబివుల్లా

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం టు ఒంగోలుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు యర్రగొండపాలెం వైసీపీ పట్టణ అధ్యక్షులు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ జబివుల్లా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు మారుమూల ప్రాంతం ఏళ్ల తరబడి నిరీక్షణ జిల్లా కేంద్రానికి వెళ్ళాలి అంటే మూడు బస్సులు మారాల్సిన పరిస్థితి, ఆ ఇబ్బందులను, స్థానిక ప్రజల పరిస్థితిని దగ్గర నుంచి చూసిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు పీఆర్డీ, జెడ్పీ సమావేశంలో జిల్లా అధికారులతో, డిపో మేనేజర్‌లతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు డిపో మేనేజర్ శ్రీనివాస్ యర్రగొండపాలెం నుంచి ఒంగోలుకు బస్సులు నడపనున్నట్లు ప్రకటించారు. ఈ నెల 7వ తేదీ నుంచి ప్రతి రోజు నాలుగు ట్రిప్పులు తిరిగేలా ప్రణాళిక సిద్ధం చేసారు. ఈ మేరకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కి యర్రగొండపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని సయ్యద్ జబివుల్లా తెలిపారు.

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు నాలుగు అర్జీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు అర్జీలు అందినట్లు తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ తెలిపారు. అందులో ఒకటి పొలాన్ని ఆన్లైన్ చేయాలని, రెండు టూ టూ ఏ జాబితా నుంచి భూమిని తొలగించాలని, మరో రెండు అర్జీలు పొలాన్ని సర్వే చేయాలని అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, మండల సర్వేయర్ సిహెచ్ కోటరాజు, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వి.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పట్టణ వీధుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు. ప్రధాన వీధుల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో సిబ్బందితో కలిసి సోమవారం డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మరియు పంచాయతీ కార్యదర్శి జి.అరవింద రెడ్డి పర్యటించారు. మెయిన్ రోడ్డు, సి ఎస్ పురం రోడ్డు, కనిగిరి రోడ్డు, కందుకూర్ రోడ్డు, నెల్లూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా దుకాణాల ముందు ఇష్టారీతిన వాహనాలు నిలిపి ఉంచడంతోనే ఇబ్బందులు ఎదుర వుతున్నట్లు గుర్తించారు. దుకాణదారులకు ఒకటికి రెండుసార్లు హెచ్చరించి పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేస్తామని దుకాణదారులకు హెచ్చరికలు చేశారు. సరుకు ఎగుమతి, దిగు మతి వాహనాలను నిర్ణీత వేళల్లోనే తిరిగేలా చూడాలని ఆదేశించారు. బస్సులు నిలిపే ప్రదేశాల వద్ద ఆటోలు ఇష్టా రీతిన నిలపడంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని కొందరు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఆటోలు క్రమపద్ధతిలో తిరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు వారికి తెలియజేశారు. అంతేకాకుండా ట్రాఫిక్ అంతరాయం కలిగే ఫ్లెక్స్ బోర్డ్ లను తీసేయాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ పంచాయితీ దుకాణాల బయట బోర్డర్ లైన్ వేస్తారు దాని ముందుకు ఏవైనా అడ్వర్టైజ్మెంట్ ఫ్లెక్స్ బోర్డ్ మరియు ఇతర సామాన్లు ఉంచితే అట్టి షాపు వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ భీమా నాయక్, ఎస్సై టి.కిషోర్ బాబు, హనుమంతునిపాడు ఎస్సై కృష్ణ పావని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన హామీల అమల్లో టీడీపీ విఫలం

వైసీపీ మండల అధ్యక్షుడు చింతా

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టిడిపి పార్టీ వైఫల్యం చెందిందని వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు చింతాశ్రీనివాసరెడ్డి అన్నారు. ముండ్లమూరులోని ఓ ప్రైవేట్ భవనంలో సోమవారం వైయస్సార్ సిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు తరలి రావాలన్నారు. జడ్పిటిసి తాతపూడి మోజెష్ రత్నం రాజు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడవడమే వారి నైజం అన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు పథకాల అమలు చేయకపోవడం వెన్నుపోటుకు నిదర్శనం అన్నారు. వైయస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి టిడిపి సానుభూతిపరులు ఓట్లేసి గెలిపించి ఓట్లు వేసినవారికి పథకాలు అమలు చేయకపోవడం అసంతృప్తితో ఉన్నా రన్నారు. పథకాలను ప్రజలకు అందించకపోవడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. వైయస్సార్సిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మేడికొండ జయంతి మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజలకు, ప్రతిపక్ష పార్టీ ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు అన్నారు. ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. వైయస్సార్ సిపి దర్శి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఆనాడు పేరుతో సంబరాలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. ప్రజలను ఆదుకొని వారి కష్టాలను గట్టెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూది దేవర అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిన పథకాల అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపుగల్లు ఉప సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఓగులూరి అనవయ్య, గొంది వెంకట అప్పారెడ్డి, పందిరి పెద్ద శీను, వంగ సుబ్బారెడ్డి, దుగ్గినేని వెంకటేష్ బాబు, దుగ్గినేని రామకృష్ణ, కొడిమెల శ్రీనివాసరావు, పాలెపోగు డగ్లస్ పాల్గొన్నారు.

4న 'వెన్నుపోటు' దినం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని హామీలిచ్చి అధికారంలోకి ఇచ్చి ఏడాది దాటినా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 4వ తేదిన కనిగిరిలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమం లో పామూరు మండలం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానికవైసిపి కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించి "వెన్నుపోటు "దినం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు ఎంపీపీ గంగసాని లక్ష్మీ, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం లో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నగదు బదిలీ ద్వారా సుమారు రూ. 2.70 లక్షల కోట్లను పేదలకు వారి ఖాతాల్లో జమ చేసి పేదల ఆర్థిక జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దేశానికే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. అబద్దపు హామీలతో అధికారం లోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క హామీని కూడా అమలు చేయని కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా అందరూ తరలి వచ్చి ప్రజల పక్షాన పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, షేక్ చాంద్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, చెనికల శ్రీనివాసులు, షేక్ గయాజ్, తాతపూడి రాము, శ్రీరామ శ్రీనివాసులు, గంధం ఏసు రత్నం, మిరియం రామారావు, ముడియాల అనంతరెడ్డి, కందుల శివరామిరెడ్డి, బద్రిస్వామి రంగారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, మోరబోయిన రాధాకృష్ణ, మంచికంటి మధుసూదన్ రావు, పబ్బతి సూరి, బివి రెడ్డి, రాగిపిండి సత్యం, మారారెడ్డి మాలకొండారెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, పోలు బాలిరెడ్డి, బాలిరెడ్డి, పిరికిటి వెంకటనారాయణ, చల్లా నారాయణ, సీదనబోయిన గిరిబాబు, సూరిపోగు నారాయణ, కర్రా కృపానాథం, కోడూరి రామసుబ్బారెడ్డి, బద్దెపూడి జార్జీ, కుమ్మరికుంట శాంసన్, తుమ్మా పిచ్చిరెడ్డి, తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఉడుముల ఆదినారాయణ రెడ్డి, తుపాకుల ఆంజనేయులు రెడ్డి, మాలెం అంజిరెడ్డి, షేక్ ఆరిఫ్, కందుల మహేంద్ర పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినోత్సవానికి..తరలి రావాలి

మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలను చేసిన మోసాలపై ప్రశ్నించడానికి జూన్ 4వ తేదీ జరిగే వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమానికి తరలి రావాలని రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. పట్టణంలోని ఆయన గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ 9 గంటలకి పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తహసీల్దార్‌కి మెమోరాండం అంది స్తామన్నారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయినా కూడా నేటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదన్నారు.ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం నేరవేర్చ లేదని బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇంకా అమలు చేయలేదన్నారు.ఆర్.బి.కే వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి మధ్య వర్తి విధానం తీసుకువచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఇంటి వద్దకే రేషన్ పంపిణీ అని నూతన విధానం ప్రవేశపెట్టింది మేము,మీరు రేషన్ దుకాణాల పాత విధానాన్నే మళ్ళీ ప్రవేశపెట్టి ఏదో సాధించినట్టు సంబరాలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4వ తారీఖున వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా,చేజర్ల నారాయణరెడ్డి,మరుప్రోలు ఏడుకొండలు రెడ్డి,అంకమ్మరావు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినానికి..తరలి రండి

వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో దర్శిలో ఈ నెల 4వ తేది ఉదయం 10 గంటలకు జరుగు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలంటూ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ముందుగా ఆయన మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై వెన్నుపోటు దినం గోడ పత్రికను ఆవిష్కరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, చంద్రబాబు చేస్తున్న మోసాలు, అరాచకాలు, అన్యాయాలపై నిరసన తెలిపేందుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలంటూ క్రిష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి రమణయ్య, కసిబిసి నాగరాజు, తాళ్లూరి నగేష్, ఐలూరి శ్రీనివాసరెడ్డి, షేక్.రసూల్ బాషా, గుడిపాటి నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణలో భక్తిశ్రద్ధలు పాటించాలి

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వెలిచి ఉన్న శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను ఈనెల 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కనిగిరి సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం దేవస్థానం ఈవో గిరి రాజా నరసింహ బాబు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో కుటుంబాల సమేతంగా బ్రహ్మోత్సవాలను వైభవముగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ముందుగా దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు సత్యసాయి అతిథులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సమావేశంలో కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర యశ్వంత్, పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఎస్ఐ టి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మోసాలను ఎండగడదాం

గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలకు ఇస్తానన్న పథకాలను ఇవ్వడంలో విఫలం చెందిన ప్రభుత్వాన్ని ఎండగడదామని జూన్ 4ను వెన్నుపోటు దినంగా పాటిద్దాం అని ప్రకాశం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు, జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల కూడలిలో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షతన గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను పథకాలను అమలు చేయడంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విఫలమయ్యాడని ప్రజలకు పథకాలు ఇవ్వడంలో వెన్నుపోటు పొడిచారని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ నెల 4వ తేదీ వెన్నుపోటు దినంగా పాటిద్దామని ఆయన అన్నారు ఇంతటి మోసపూరిత విధానాలతో ప్రజలను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారని సంవత్సరం గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్లా సుబ్రమణ్యం, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, ఎంపీటీసీ గిద్ద బ్రహ్మయ్య, మేడం ఆదిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు అనిల్, ఆవుల తిరుపతిరెడ్డి, ఏటీఆర్, బొబ్బ వెంకటరెడ్డి, గంజి పరమేశ్వర్ రెడ్డి, మోడీ నారాయణ, అయినకోట రంగయ్య, నన్నసాని నారాయణ, ఎస్కె కమల్, వలి, ట్రైలర్ నరసయ్య, బాలస్వామి రెడ్డి, గజ్జల నాగిరెడ్డి మాజీ డీలర్ నాగయ్య, సుబ్బారెడ్డి ,తగరం దేవదానం, సంగటి బాబు, డేవిడ్, చినబాబు, విమలమ్మ, పుల్లారెడ్డి, వెంకటరెడ్డి ,వెంకటేశ్వర్లు, నాని తిరుపతిరెడ్డి, నాగేశ్వరరావు, ఆదినారాయణ, గంగ్ర వెంకటరెడ్డి, వెన్న రమణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, గాలి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాలపై వీఆర్వోలు దృష్టి సారించాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన అర్జీలను ఎంతవరకు పరిష్కరించారో వాటి వివరాలు తెలియజేయాలన్నారు. పెండింగ్లో ఉన్న అర్జీలను ఎందుకు పరిష్కరించలేదు వాటి కారణాలు తెలియజేయాలన్నారు. పలు రకాల సమస్యపై వచ్చిన అర్జీలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా నూతనంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన చౌక దుకాణాలపై వీఆర్వోలు దృష్టి సారించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు అయ్యప్ప రెడ్డి, పెద్దన్న, నాగేశ్వరరావు, కోటయ్య, గురవయ్య, చల్లా బ్రహ్మ తేజ, దయానందం, వేణుగోపాల్ రెడ్డి ,సుజాత, శ్రీనివాసరావు, దేవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'వెన్నుపోటు దినం' విజయవంతం చేయండి

కేపీ నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : జగనన్న పిలుపుమేరకు జూన్ 4న నిర్వహించనున్న "వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. వెన్నుపోటు దినం పోస్టర్‌ని కొమరోలు మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సారె వెంకట నాయుడు మండల అధ్యక్షులు మేరిగ రవి కుమార్, కొమరోలు మండల బాధ్యులు నాదెండ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు -1.ఎంపీటీసీ సుభాని, కొమరోలు.-2 ఎంపీటీసీ షేక్ మౌలాలి,బాదినేని పల్లె సర్పంచి జయరాం రెడ్డి, వైస్సార్సీపీ మండల నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పురపాలక పరిధిలోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకుజరుగు తున్న వేసవి విజ్ఞాన తరగతులను సోమవారం గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందించేలా ఉండాలి చదువు తోపాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకొని ముఖ్యంగా తల్లితండ్రులు గురువుల పట్ల వినయ విధేయతలతో ఒదిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారుగా తయారవు తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్. ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలుగు ఉపాధ్యాయులు అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు యువ ప్రగతి పథంసంస్థ వ్యవస్థాపకులు ఎస్డి ఫరూఖ్ నిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - కనిగిరి: అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిపి రామారావు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్ల ఇళ్ళ స్థలాలు కేటాయింపుతో పాటుగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేద కుటుంబాలకు 3 ఎకరాల చొప్పున ప్రతి కుటుంబానికి అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అన్యక్రాంతమైన భూముల వివరాలను సేకరించి భూమిలేని నిరుపేదలకు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్వో రవిశంకర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు, జయంపు కోటయ్య, జయంపు అంకమ్మ, పాల్గొన్నారు.

పంటలపై డ్రోన్‌తో సులువుగా పిచికారి

విశాలాంధ్ర-దొనకొండ: పంటలపై డ్రోన్‌తో మందులు, నీటిలో కరిగే ఎరువులను సులువుగా తక్కువ వ్యవధిలోనే పిచికారి చేయవచ్చని కోరమండల్ ప్రతినిధులు తెలిపారు. మండలంలోని మంగినపూడి, భూమనపల్లి గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని దర్శి కేవికే దే నోడల్ అధికారి టి.మానస ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి అందిస్తున్న పథకాలను వివరించారు. భూసార పరీక్షలు చేయించుకుని, ముందస్తు లోదుక్కులు చేపట్టి వేరు కుళ్ళ తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. పంట నమోదు చేసుకుంటే ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ, సర్పంచ్ రాచగొర్ల వెంకటయ్య (మహేష్) పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ కార్డులు మంజూరు చేయాలి

తహసీల్దార్ సురేష్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో అర్హత ఉన్న కౌలు రైతులందరికీ సిసి ఆర్సి కార్డులను మంజూరు చేయాలని మండల తహసీల్దార్ ఆవుల సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని రైతు సేవ కేంద్రంలో వీఆర్వోలు గ్రామ వ్యవసాయ సహాయకులకు కౌలు రైతుల కు సిసిఆర్సి కార్డులపై జరిగినఅవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడారు. 2025 సంవత్సరానికి మండలంలో 1093 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను ఇవ్వాల్సి ఉందన్నారు. సిసిఆర్సి కార్డుల కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని, కౌలు రైతులకు భూమిపై ఎటువంటి హక్కులు ఉండబోవు అని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగ లక్ష్మి మాట్లాడుతూ కౌలు రైతులందరికీ సూక్ష్మ పోషకాల ను రాయితీపై పొందవచ్చని పంటల నష్టపరిహారం వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. ఆయా గ్రామ వీఆర్వోలు ద్వారా సిసిఆర్సి కార్డులను పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వీఆర్వోలు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

మేడ వెంకటరావు

విశాలాంధ్ర - వేటపాలెం : నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ వెంకటరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్రంలోని అన్ని మండల కార్యాలయాలలో పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడ వెంకటరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఎన్నికలలో ప్రతి పేదవానికి గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసి ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. సూపర్ సిక్స్ పథకాలంటూ గెలిచిన ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు స్థలం కేటాయించి కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. కార్పొరేట్ సంస్థలు కోరితే వారు కోరిన విధంగా స్థలాలు,రాయితీలు అన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడతారని, పేదవానికి మాత్రం ఇంటి స్థలం ఇవ్వడానికి వెనుకాడడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని ప్రతి పేదవారికి స్థలం ఇవ్వాలని లేకుంటే ఎంతటి పోరాటానికైనా భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమని ఆయన అన్నారు. అనంతరం మండల తాసిల్దార్ శివ పార్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ.మండల కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ కామ్రేడ్ కృష్ణారెడ్డి, అక్కల నాగమణి, వీర్లంకమ్మ, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆరోగ్య ప్రమాణాలు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయటం వలన ఆరోగ్య ప్రమాణాలు పెంపొందించుకోవచ్చునని ఏబి ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిసి రవిచంద్ర కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా శాఖ అధికారి ఉత్తర్వులను అనుసరించి జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కళాశాలలో యోగ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమానికి యోగా మాస్టర్ వి.పోలయ్య విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ శిక్షణ జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ కె.బాలుగురవయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్.దాసు, రసాయన శాస్త్ర విభాగాధిపతి బి.కోటేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనిక సైనిక సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ సభ్యులకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. తాండ్ర ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం విజయలక్ష్మీపురం మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన సందర్భంగా ఇప్పటి వరకూ తాను నిర్వహించిన బాపట్ల అసోసియేషన్ అధ్యక్షుని హోదాతో పాటు కమిటీ మొత్తానికి ఎన్నికలు నిర్వహించి సరికొత్త ఉత్తేజాన్ని నింపుతూ సమర్థత సామర్థ్యం కలిగిన నూతన కమిటిని ఎన్నుకోవటం జరిగిందన్నారు. పదవులు పొందిన వారు అలంకార ప్రాయానికి మాత్రమే అనుకోకుండా మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. బాపట్ల ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ వి.కృష్ణా రావు,జనరల్ సెక్రటరీగా షేక్ మొహినుద్దీన్,జాయింట్ సెక్రటరీగా పీతా సారధి,కోశాధికారిగా పువ్వాడ యల్లమందలు ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మద్దతు జేసిన బాపట్ల జిల్లాలోని మెజారిటీ అసోసియేషన్‌లను ఏకం చేసి త్వరలోనే తాను ఇప్పటి వరకు నిర్వహించిన జిల్లా అధ్యక్షుని పదవితో పాటు నూతన జిల్లా కమిటీకి కూడా త్వరలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి కొత్తగా జిల్లా కమిటీని కూడా ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డితో పాటు కమిటీ సభ్యులు అందరూ మాజీ సైనికుల సంక్షేమానికి కట్టుబడి,మాజీ సైనికులకు కుటుంబ సభ్యులకు భరోసానిస్తూ మాజీ సైనికుల అభివృద్ధికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్య సలహాదారులుగా నియమింపబడిన తోట దుర్గా రావు, ఆడిట్ మెంబర్లుగా నియమింపబడిన షేక్ నిజాముద్దీన్,బక్క రామకృష్ణా రెడ్డి,మునిపల్లె శ్రీనివాసరావు,సీనియర్ మహిళా సభ్యురాలు మాధవిలతతో పాటు మాజీ సైనికులు వీర నారీమణులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో..దారపనేని, కాకొల్లు

విశాలాంధ్ర-పామూరు : లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ ఎండి వడ్లమూడి నాగేంద్ర,లక్ష్మీ శిరీష దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమం తాడేపల్లి లోని వి.ఆర్ అపార్ట్మెంట్స్‌లో నిర్వహించారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు లు పాల్గొని వడ్లమూడి నాగేంద్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వడ్లమూడిని దారపనేని పట్టు వస్త్రంతో సత్కరించారు. కాకొల్లు నాగేశ్వరరావు మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ శ్రీ సీతారాముల చిత్రపటాన్ని బహుకరించారు. వడ్లమూడి హరికృష్ణ, నాగార్జున, అల్లు శ్రీనివాసులు, దుద్దుకూరి లక్ష్మణ్, కాకొల్లు బాబూరావు, నంబూరి నరసింహారావు, బురగా వెంకటేశ్వర్లు, పర్వతనేని బద్రీనాథ్, మన్నం వెంకటస్వామి, కామిరెడ్డి లక్ష్మణ్, మాగుంటి మాధవ, ఏనుగంటి వెంగళరావు, కొట్టే సాయి తదితరులు వడ్లమూడి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలి

సీపీఐ, కాంగ్రెస్ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించకపోవడం దారుణమని ఇప్పటికైనా స్థలాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా నివాస స్థలాలు మంజూరు చేస్తామని ప్రకటించిన ఎన్డీఏ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసాలు లేక వేలకు వేలు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాసరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం మాట్లాడుతూ నివాస స్థలాల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పట్టణంలో రెండు సెంట్లు, రూరల్ ఏరియాలో మూడు సెంట్లు చొప్పున నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో మరోవైపు చాలిచాలని వేతనాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుసేన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగూర్‌వలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రెహానాభాను, సీపీఐ నాయకులు దుప్పట్ల కాశయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు ఎస్‌కె నాగూర్‌వలి, ఏఐటీయూసీ నాయకులు కేశవరావులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. అర్హులైన వారందరికీ గ్రామాల్లో మూడు సెంట్లు స్థలము పట్టణాల్లో రెండున్నర సెంటు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు రుణాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు ఏపీ రైతు సంఘం నాయకులు పివి కొండయ్య, సిపిఐ నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య ఎస్ శ్రీను మాలకొండయ్య పలువురు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ఎస్‌పురం ఎస్ఐగా ఎం.వెంకటేశ్వరా నాయక్

విశాలాంధ్ర-సిఎస్‌పురం : సిఎస్పురం మండలం నూతన ఎస్సైగా ఎం వెంకటేశ్వర నాయక్‌ను నియమించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఆర్ సుమన్‌ని వీఆర్‌కు బదిలీ చేశారు. వీఆర్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వర నాయక్‌ను సిఎస్పురం ఎస్‌ఐగా నియమించడంతో సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు విఘాతం కలగకుండా చర్యలు తీసుకున్నామ హామీ ఇచ్చారు. ఎవరైనా పేకాట కోడి పందేలు ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, బికెఎంయు ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు ఇచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని బాపట్ల తాహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి ఇళ్ల స్థలాల ఇవ్వాలని వినతి పత్రం అందించారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు.యువతకు ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు.సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రజలను మోసం చేశారని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి,పొగాకు,మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా కూటమి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు,సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ జెల్డి రత్నకుమారి, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, లబ్ధిదారులు మామిడి బత్తుల కనకదుర్గ, సునీత, మామిడి బత్తుల ప్రసన్న, యక్కటి కృష్ణవేణి, నర్మద,పార్వతీ, ఎల్లమ్మ, అన్నపూర్ణ, తిరుమల అలివేలు, పెదగంటి చిన్న అలివేలు, సతీష్, యేసురత్నం, ఫణి, అంజి లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం కదంతొక్కిన పేదలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు అనుకూలంగా ఉన్న నివేశన స్థలాలు ఇవ్వాలని సీపీఐ సంతమాగులూరు మండల సమితి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఐ మండల సమితి కార్యదర్శి మల్లెల ఏసోబు,సహాయ కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సీపీఐ,అనుబంధ సంఘాల నేతలు,కార్యకర్తలు,సానుభూతిపరులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పార్టీ జెండాలు చేతబూని నినదించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారని విమర్శించారు. అలాగే పేదలకు సొంతింటి కల సాకారం చేస్తామని చెప్పిన సీఎం చంద్రబాబు,ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆరోపించారు. దీంతో పాటు తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాల అమలపై వాయిదా వేస్తూనే ఉన్నారని ధ్వజమెత్తారు.ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ప్రజా సమస్యల పట్ల కూటమి ప్రభుత్వానికి,అధికార యంత్రాంగానికి పట్టడం లేదని మండిపడ్డారు.సంతమాగులూరు మండల కేంద్రం, ఏల్చూరు, కొమ్మాలపాడులలో తాగునీటి సమస్య జఠిలంగా మారిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నా పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ రవిబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నేతలు మేకల రమణయ్య,వీదర్ల కొండయ్య, షేక్.మౌలాలి, జాగర్లమూడి మస్తాన్ వలి,షేక్.మహమ్మద్ రసూల్, పగిడి ఏసు,శ్రీను, షేక్. మహమ్మద్ మున్నీసా, మేకల చింతలయ్య పాల్గొన్నారు.

ఘనంగా మస్తానయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర టీడీపీ టీఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై మస్తానయ్య చేత కేక్ కట్‌చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. మస్తానయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర టీడీపీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్‌పి యాదవ్, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి, ఏపీయూ డబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం అల్లూరిరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు డీ ఆదాం సాహెబ్ ఉన్నారు.

సజ్జాపురం వీఓఏపై చర్యలకు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - సంతమాగులూరు : డ్వాక్రా మహిళలకు చెందిన రుణాల తాలూకా కిస్తీలను బ్యాంకులో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడిన సజ్జాపురం వీఓఏ అనూరాధపై చర్యలు తీసుకోవాలని మహిళా గ్రూపు సభ్యులు కోరారు. ఈ మేరకు సీపీఐసంతమాగులూరు మండల సమితి కార్యదర్శి ఏసోబు,సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ఎంపీడీవో జ్యోతిర్మయికు సోమవారం వినతిపత్రం సమర్పించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం సజ్జాపురానికి చెందిన విఘ్నేశ్వర,భాగ్యలక్ష్మి పొదుపు సంఘం, మహేశ్వర పొదుపు గ్రూపులకు సంబంధించిన రుణాలను కిస్తీలను వారీగా బ్యాంకులకు చెల్లించాల్సి ఉంది,ఆ రుణాల నగదును అదే గ్రామంలోని వీఓఏ అనూరాధకు సదరు గ్రూపుల మహిళలు చెల్లింపు చేసినట్లు తెలిపారు.అయితే వీఓఏ బ్యాంకులో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడిందని వారు ఆరోపించారు. ఈ విషయాన్ని వెలుగు ఏపీఎం హనుమంతరావు సీసీ వెంకయ్య దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని వాపోయారు.దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి,తమకు న్యాయం చేయాలని ఆయా పొదుపు గ్రూపుల మహిళా సభ్యులు ఎంపీడీవోను కోరారు.

పేదలకు సాయపడటం అందరి బాధ్యత

ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ కుమార్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : యువ నాయకుడు పోకూరి సుస్వాంత్ పేదలకు ఆర్థిక సహాయ సహకారాలు అభినందనీయమని ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి ఫోర్ లో భాగంగా సోమవారం సంతనూతలపాడు మండలం వేములపాడు గ్రామపంచాయతీ చెందిన దళిత విద్యార్థిని అడ్డగ బొట్టు మహాలక్ష్మికి విద్యాభివృద్ధి శాసనసభ్యులు బి ఎన్. విజయ్ కుమార్ సమక్షంలో యువ నాయకుడు పోకూరి సుస్వాంత్ ఒక లక్ష 50 వేల రూపాయలు చెక్కు ను అందజేశారు. అదేవిధంగా గొర్లమెట్ట గ్రామానికి ఆర్వో ప్లాంట్ కు 2,50,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరి బాబు మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్. మాధవిలత క్లస్టర్ ఇంచార్జి మద్దినేని చైతన్య టిడిపి నాయకులు బొద్దపాటి చంద్రశేఖర రావు మలసాని నరసింహారావు మారెళ్ళ శ్రీనివాసరావు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర-2047'పై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 'స్వర్ణాంధ్ర-2047'పై విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పోటీల్లో 15 మంది బాలబాలికలు పాల్గొన్నారు. అనంతరం పిల్లలతో పుస్తక పఠనం చేయించారు.మరో రెండు రోజులు వరకు క్విజ్,ఆటపాటలపై పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు. ఆసక్తిగల పిల్లలు గ్రంథాలయంలో జరిగే పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

శ్రీరంగసాయి మృతికి ఎమ్మెల్యే ఏలూరి సంతాపం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని బోడవాడ గ్రామానికి చెందిన కోటా వెంకట్రామయ్య కుమారుడు శ్రీరంగసాయి (వేణు) మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హైదరాబాదులోని అబ్బిగూడ నివాసంలో సాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయి మృతి ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల ఓదార్చి ధైర్యం చెప్పారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

బీజేపీలో చేరికలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ జీ హాజరయ్యారు.ఆయన సమక్షంలో చీరాల మండల అధ్యక్షులు బక్కా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో చీరాల మండలంలోని 10 కుటుంబాల వారు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మువ్వల వెంకటరమణారావు, బందారుపల్లి హేమంత్ కుమార్,అర్వపల్లి కుమార్, మేడికొండ భరణీ రావు,కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, కాకుమాను సుబ్బారావు,రాజేష్ వైష్ణవ్,తడవర్తి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా చీరాల శాఖ గ్రంథాలయంలో విద్యార్థులతో నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞాన దాయకమైన పుస్తకాలు చదివించి వారి చేత కథలు చెప్పించారు. ఉపాధ్యాయిని ఆర్.రూపాదేవి సంగీత తరగతులు నిర్వహించారు.పిల్లల చేత యోగా చేయించారు. పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేక్రమములో అంత్యాక్షరి ఆటల పోటీలు నిర్వహించారు. సమ్మర్ క్యాంపుకు పంపుతున్న తల్లిదండ్రులకు గ్రంథ పాలకురాలు డి.ధనమ్మ ధన్యవాదములు తెలిపారు. జూన్ 3వ తేదీన స్వర్ణాంధ్ర- 2047 అంశంపై వ్యాసరచన పోటీలు, 4న చిత్రలేఖనము, 5న క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నివేశన స్థలాల కోసం నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : నివేసిత స్థలాల కోసం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లాలోని టంగుటూరు మండల కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కొండెపి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ వీరారెడ్డి,మరియు టంగుటూరు మండల కార్యదర్శి టి ప్రభాకర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నూక తోటి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రంగుల సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర - ఒంగోలు : గత నెలలో ప్రారంభించిన రంగుల సమ్మర్ క్యాంపులో డ్రాయింగ్ మరియు పెయింటింగ్, కూచిపూడి నృత్యం, హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ కొన్ని విద్యార్థులు ఒంగోలులోని గాంధీ పార్క్‌లో వారి వారి చిత్రాలను ఎగ్జిబిషన్‌గా ప్రదర్శించారు. వార్త పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, వీక్షకులు విద్యార్థుల చిత్రాలను చూసి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఒంగోలు నగర కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు పార్టిసిఫికేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవలం నెలలో రోజులలో విద్యార్థులకు అద్భుతంగా శిక్షణ ఇచ్చిన సంధ్య రంగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెళ్ళ అరుణతో పాటు, సీనియర్ ఆర్టిస్టులు నాగజ్యోతి, రాధా తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- ఒంగోలు : జేఈఈ అడ్వాన్స్డ్ -2025 ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎం రఘునాథ్ మకని ఆల్ ఇండియా మూడో ర్యాంక్, వి మణికంఠ బాబు ఆల్ ఇండియా 119 వ ర్యాంక్, కె లోకా క్రితి ఆల్ ఇండియా 1343 వ ర్యాంక్ సాధించారు. ఐఐటీకి పదిమంది విద్యార్థులు సాధించారు. ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి, డైరెక్టర్లు ఏ గణేష్ రెడ్డి, ఏ గంగా శంకర్ రెడ్డి, సీఈవో ఎన్ వి సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

తైక్వాండో పోటీలలో కింగ్స్‌వే అకాడమీ క్రీడాకారులకు ఓవరాల్ ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లాల తైక్వాండో పోటీలలో రేపల్లె కింగ్స్ వే అకాడమీ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు అకాడమీ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ కొక్కిలిగడ్డ జగన్మోహన్ రావు తెలిపారు. ఈ పోటీలు ఉమ్మడి గుంటూరు జిల్లా టైక్వాండో అసోసియేషన్ కింగ్స్ వే అకాడమీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ టోర్నమెంట్‌కు క్రీడాకారులు గుంటూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, రేపల్లె, నిజాంపట్నం, తెనాలి ప్రాంతాల నుండి సుమారు 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో రేపల్లె కింగ్స్ వే అకాడమీ క్రీడాకారులు మొదటి స్థానంలో నిలిచారు.రెండో స్థానంలో గుంటూరు క్రీడాకారులు, మూడో స్థానంలో చిలకలూరిపేట క్రీడాకారులు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు రేపల్లె మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు,న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నయాబ్ రసూల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎల్.వి ప్రసాద్, శివశంకర ప్రసాద్,నెల బాలుడు, ఎం.శ్రీనివాసరావు, న్యాయవాది ఇందూరి రాజేష్, అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రంగా, జాయింట్ సెక్రెటరీ కే.ప్రసాద్ బాబు,కోచ్‌లు కే.బాబురావు,రాకేష్ వర్మ,సాంబశివరావు,మస్తాన్ వలి,రామకృష్ణ, అనురాధయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 9,10,11 తేదీలలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని జగన్ మోహన్ రావు తెలిపారు.

నూతన సాగు పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - తాళ్లూరు: వ్యవసాయ రంగంలో రైతులు ఎప్పటి కప్పుడు నూతన సాగు పద్ధతులను పాటిస్తూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చు కోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. నాగంబొట్ల పాలెంలో వికసిత్ కృషి అభియాన్ కార్యక్రమం గురించి , ఖరీఫ్ ముందస్తు సాగు చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. నూనె గింజలు సాగు చేయటంలో విత్తనాల మీద పాలిమర్ కోటింగ్ వేసుకుని నాటు కోవటం వలన ప్రయోజనాలు తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలో అర్హత కలిగిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ ఎ.జితేంద్ర కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వము అర్హత కలిగిన పేదలకు నివాస స్థలాలకై పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామ ప్రాంతంలో ఒకటిన్నర సెంట్లు స్థలాలు ఇవ్వటం వల్ల చాలా మంది కొత్త నిర్మాణము చేపట్ట లేకపోయారని, ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇస్తామని ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఒక్కో గృహ నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, భూమిలేని పేదలకు సాగు కోసం భూమిని మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్, ఆర్ యోగయ్య, అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

'యోగాంధ్ర' టీ షర్ట్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర టి షర్ట్స్ ను మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన బాల త్రిపుర సుందరి దేవి ఆలయ సమీపంలో సోమవారం నిర్వహించారు. మంగళవారం జరుగు యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లు కొరకు జరుగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యోగులు, ప్రజలు పాల్గొని విజయవంతంగా చేయాలన్నారు. యోగా చేయడం వలన శారీరక మానసిక అభివృద్ధి జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాజ్ కుమార్, ఐసిడియస్ సిడిపిఓ పద్మావతి, ఈఓ రజనికుమారి, యస్ ఐ శివబసవరాజు, డిప్యూటీ ఎంపిడిఓ రామసుబ్బయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కె.ఎస్.జవహర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కె.ఎస్.జవహర్‌ని విజయవాడలోని మామిళ్లపల్లి కళావేదికలో సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ.శేషాద్రి. గద్దె. మల్లయ్య., పుచ్చకాయల సాంబశివరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయండి : వేంకటరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : జూన్ 4 వ తేది న జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకట రెడ్డి కోరారు.సోమవారం దర్శి పార్టీ ఆఫీస్ లో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జరిగింది ఈ సందర్భంగా వెన్నపూస వెంకట రెడ్డి మాట్లాడుతూ జూన్ 4 వ తేది ఉదయం 10 గంటలకు దర్శి పార్టీ ఆఫీస్ నుండి తహసిల్దార్ ఆఫీస్ వద్దకు ర్యాలీ గా వెళ్ళి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపాలిటీ వింగ్ కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కె. వి.రెడ్డి, జిల్లాఎస్సి సెల్ అధ్యక్షులు దేవ ప్రసాద్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కొల్లా భాస్కర్ గారు,ఎం పి టి సి బండి గోపాల్ రెడ్డి, దర్శి నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

వెంగమాంబ పేరంటాలకు ప్రత్యేక బస్సులు

కనిగిరి ఆర్టీసీ డిపో డిఎం షాహినా బేగం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నరవాడలో జరుగు శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కనిగిరి ఆర్టీసీ డిపో డిఎం షాహినా బేగం తెలిపారు. స్థానిక బస్టాండ్ లో సోమవారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా షాహినా బేగం మాట్లాడుతూ కనిగిరి , పామూరు, నుండి నర్రవాడ కు 18 ,19 తేదీలలో 24 గంటలు ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలకు కోరారు.

కొండవీటి పోలేరమ్మ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు మద్దులూరు రోడ్ లోని తంబళ్లగుంట వాగు సమీపంలో వేంచేసియున్నా కొండవీటి పోలేరమ్మ తల్లి 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఆలయ అర్చకులు నేలబట్ల శ్రీనివాస్ శాస్త్రి ఆధ్వర్యంలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి.

పామూరు ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు రీజినల్ చైర్మన్ సన్నపరెడ్డిసురేష్ రెడ్డి సోమవారం పరిశీలించి సమస్యలను తెలుసుకున్నారు. పామూరు నుండి నెల్లూరు, విజయవాడ, చెన్నై, విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు, తెలంగాణ లోని వివిధ ప్రాంతాలకు ఈ ప్రజలు వలస పోయి ఉన్నారని, పామూరు కేంద్రముగా ఈ ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయని, బస్సు డిపో ఏర్పాటు ఎన్నికలలో వాగ్దానముగా మిగిలిపోయిందని, డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొంజేటి వెంకట రమణయ్య సురేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

సరిహద్దు సూచిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-కొమరోలు : మండల పరిధిలోని రహదారులపై సోమవారం స్థానిక ఎస్సై నాగరాజు సరిహద్దు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారి, అమరావతి కడప రాష్ట్రీయ రహదారి, గిద్దలూరు మరియు కొమరోలు రహదారులపై కొమరోలు పోలీస్ స్టేషన్ సరిహద్దు పరిధిని సూచిస్తూ సీఐ రామకోటయ్య, ఎస్ఐ నాగరాజు నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలో వాహనదారులు ప్రజలు సంప్రదించేందుకు ఈ బోర్డులోని ఫోన్ నంబర్లు ఉపయోగపడతాయని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

పీజీఆర్ఎస్‌పై ఆడిట్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 7వ తేదీ వరకు క్విజ్, వక్తృత్వ తదితరమైన 15 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. విజేతలైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అనుమానం ఉన్న వారంతా పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటమే

(మొదటిపేజీ తరువాయి)

పొజిషన్ చూయించాలని ఒక సెంటు భూమిని రెండు సెంట్లుగా మార్చి పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని లేని పక్షాన పేదల పక్షాన సదరు భూములను అర్హులైన పేదలతో ఆక్రమించి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు.ఈపాటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న 42వ డివిజన్ సరళాదేవినగర్,16వ డివిజన్ దత్తాత్రేయ కాలనీ,కార్మిక నగర్ గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ వారికి అర్జీలను సమర్పించడం జరిగింది. మీ డిమాండ్స్‌ను ప్రభుత్వం తెలియజేస్తానని, తనపరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, జిల్లా కార్యవర్గం సభ్యులు ఆర్. రామకృష్ణ, యం విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు. ఎంపి సలార్ గారు. నూనె మోహన్ రావు శాఖ కార్యదర్శులు అంకయ్య. పోలమ్మ. గోపి. వసంత. మాపుళ్ళమ్మ. వెంకటరమణ, వివిధ కాలని వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గూడు కోసం..పేదల గోడు

(మొదటిపేజీ తరువాయి)

ఒకటిన్నర సెంటు ఇస్తామంటే సీపీఐ వ్యతిరేకించిందన్నారు. చిన్న కుటుంబాలకు కూడా ఆ స్థలం సరిపోదని ప్రస్తుత ప్రభుత్వం రెండు సెంట్లు పట్టణాల్లో, మూడు సెంట్లు పల్లెల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, పేద ప్రజలు ఆనందంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లని అన్నారు. వెంటనే పేద ప్రజలకు ఇంటి స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయాలన్నారు. బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ఇప్పటికే నివేశన స్థలాల కోసం సచివాలయంలోని అధికారులకు, దరఖాస్తులు సమర్పించినప్పటికీ వాటిపై విచారణ జరపలేదన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి అర్హులైన నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు నివేశన స్థలాల మంజూరు కోసం సీపీఐ అండగా ఉండి వారి తరపున పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ప్రస్తుత తరుణంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు అప్పనంగా భూములు అప్పచెబుతున్నారని, నిరుపేదలు వారికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా వెంకట్రావు మాట్లాడుతూ చీరాల మండలం వాడరేవు ప్రాంతంలో కొంతమందికి ఇండ్ల పట్టాలు ఇచ్చారని, వారెవరో, ఎక్కడివారో కూడా తెలియదన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంలో చిల్ల చెట్లు పెరిగి అడవిని తలపిస్తుందన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి మనుషులకు భూకేటాయింపులు జరుగుతున్నాయని, నిరుపేదల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. జీవనోపాధి వంకతో పెద్దలకు భూకేటాయింపులు కాకుండా నిరుపేదల ఇంటి కోసం ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సీపీఐ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. సీపీఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు మాట్లాడుతూ చీరాల మండలంలోని వాడరేవు, దేవాంగపురి, రామకృష్ణాపురం ఈపురుపాలెం. రామన్నపేట గ్రామ పంచాయితీలలో నివసిస్తున్న నిరుపేదలు ఇండ్ల స్థలాల కోసం అర్జీలు సమర్పించారన్నారు.వాటిలో అర్హులైన వారిని గుర్తించడం కోసం విచారణను సైతం జరప లేదన్నారు. అర్హులను గుర్తించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనాభా పెరుగుతున్నదని, నిరుపేదలు ఒక చిన్న ఇంట్లో పెరిగిన కుటుంబ సభ్యులతో కలిసి జీవించడం కష్టమవుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. దళిత బహుజన పార్టీ జిలానీ ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం తహశీల్దార్ కె.గోపీకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు దేవతోటి నాగేశ్వరరావు, బాసి మైదయ్య చీరాల మండల కార్యదర్శి కె వీరాంజనేయులు, పున్నారావు, వాడరేవు-1 శాఖ కార్యదర్శి పి.నాగమణి, వాడరేవు-2 శాఖ కార్యదర్శి సిరిపిల్లి జయమణి, శాంతి వాడరేవు, అయోధ్య నగర్, జాండ్రపేట, ఈపురుపాలెం, రామకృష్ణపురం, తదితర పంచాయతీ నుంచి కార్మికులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోనని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేసారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని అధికారులను హెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్, కుమార్, జాన్సన్, డిప్యూటీ కలెక్టర్ పార్ధసారది, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారులు వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు.భూవివాదాలు, కుటుంబ కలహాలు,ఆస్తి తగాదాలు,ఆర్థిక లావాదేవీలకు సంబందించిన మోసాలు ఇతర పలు సమస్యలపై వచ్చిన 44 అర్జీలపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు.ఫిర్యాది దారులు ఇచ్చిన అర్జీలపై తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు.వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కుమారి నందకు పసిడి పతకం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏపీ 12వ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్-2025 పోటీలు మే31నుంచి జూన్2 వరకు హోరా హోరీగా జరిగాయి. ఈ పోటీల్లో ఏల్చూరుకు చెందిన పర్చూరు కుమారి నంద ఉత్తమ ప్రతిభ కనబరిచింది. సీనియర్ ఉమెన్ 76 కిలోల విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.అనంతరం నిర్వాహకులు చేతులు మీదుగా గోల్డ్ మెడల్‌తో పాటు జ్ఞాపికను అందు కున్నారు. కుమారి నందను గ్రామస్థులు పలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి తల్లిదండ్రులు,గురువులకు పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

'ఇంకొల్లు'ను సన్మానించటం అదృష్టమే

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఎందరో విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తును అందించి ఎందరికో మార్గదర్శకంగా నిలిచి భారత ప్రభుత్వంచే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకొని మరెన్నో పురస్కారాలు పొందిన ఇంకొల్లు రంగారావు మాస్టారును సన్మానించడం తమ అదృష్టమని మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పి.శిరీష రెడ్డి అన్నారు. శనివారం త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగిన అవార్డు కార్యక్రమంలో ఇంకొల్లుకు అవార్డును ప్రధానం చేశారు. ఆమె మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షులుగా పనిచేస్తూ ఎందరికో మూఢనమ్మకాల పట్ల అవగాహన కల్పించి చైతన్యవంతులను చేసిన గొప్ప వ్యక్తి అయన అన్నారు.ఆయన చేసిన ప్రయోగాలు,సేవలకు ఈ సేవా ప్రతిభ పురస్కారం అందించామన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ రామ్ తేజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసే పనిలో నిబద్ధత, సహృదయం, విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం తదితర విషయాలలో ఉపాధ్యాయులు మార్గదర్శకులు అన్నారు. వారిని సన్మానించుకోవడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కళాకారులు అన్నారు.వారిని సన్మానించు కోవడం సమాజంలో ప్రతి ఒక్కరి విధి అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధికారులు డుమ్మా !

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కు తాళ్లూరు మండల అధికారులు సోమవారం డుమ్మా కొట్టారు. ఒక వైపు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించమని పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నా సరే కనీసం గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొనేందుకు అన్ని శాఖల అధికారులు ఇష్ట పడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాన్ఫిరెన్స్ హాల్‌లో ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. కాని సోమవారం మాత్రం తహసీల్దార్, ఎంపీడీఓలతో పాటు మిగిలిన శాఖల అధికారులు ఎవ్వరూ కూడ రాక పోవటంతో ఖాళీ కుర్చులు దర్శన మిచ్చాయి.

దేవస్థాన భూముల కౌలుకు వేలం

విశాలాంధ్ర - తాళ్లూరు: తాళ్లూరు వేణుగోపాల్ స్వామి దేవస్థాన భూములు కౌలుకు సాగు చేసుకొనుటకు సోమవారం దేవస్థానం ఆవరణలో వేలం పాటను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జె పంగులూరు గ్రూపు దేవస్థాన ఈఓ యూ శ్రీనివాస రావు (వాసు బాబు) సమక్షంలో వేలం పాటను నిర్వహించారు. సర్వే నంబర్ 641-2లో 12 ఏకరాల సాగుకు కౌలు పాటను నిర్వహించగా 35 మంది రైతులు పాల్గొన్నారు. అందులో కొత్త పాలెం గ్రామానికి చెందిన కైపు రామ కోటి రెడ్డి రూ. 1.75 లక్షలకు పాటలో అధిక మొత్తంలో సొంతం చేసుకున్నారు. మూడేళ్ల గాను వేలం పాట నిర్వహించినట్లు అందులో ప్రతి సంవత్సరం రూ. 1.75 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ఈఓ వాసు బాబు తెలిపారు. గతంలో రూ. 60వేలు మాత్రమే ఉన్న కౌలు ఒక్క సారిగా రూ. 1.75 లక్షలు పలకటతో దేవదాయశాఖ, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీనివాసమూర్తికి రోటరీ క్లబ్ సభ్యుల సన్మానం

విశాలాంధ్ర-చీమకుర్తి : ఏపీఎస్ఆర్టీసీలో గత 40 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసి, రోటరీ క్లబ్లో గత కొన్ని సంవత్సరాల నుంచి గౌరవ సెక్రటరీగా పనిచేస్తున్న పరాంకుశం శ్రీనివాసమూర్తికి ఘన సన్మానం చేయడం జరిగినది. గత నెల 31న రిటైర్మెంట్ అయినా సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉద్యోగ విరమణ సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందా డాన్స్ అకాడమీ విద్యార్థులచే కూచిపూడి నాట్య ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం అంబటి వీరారెడ్డి అధ్యక్షతన సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు నాటక రంగ ప్రముఖులు గ్రేడ్ యూనియన్ ఆర్టీసీ నాయకులు ఆర్యవైశ్య ప్రతినిధులు టీవర్స్ అసోసియేషన్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు,ఆర్టీసీ అధికారులు,1977- 78 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరియు అభిమానులు, బంధువులు పాల్గొని శ్రీనివాస మూర్తి సత్యవతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వ్యవస్థక అధ్యక్షులు చెరుకూరి రవి కిరణ్, ప్రస్తుత అధ్యక్షులు కడవా రామకృష్ణ, సెక్రటరీ కే. సుధాకర్, రోటరీ క్లబ్ సభ్యులు శిద్దా సురేష్ యడ్లపల్లి రామబ్రహ్మం,మన్నం ప్రసాదు,నటులు రజితమూర్తి ఆర్టీసీ నాయకులు కే.ఎస్. రావు,కొత్తకోట వెంకటేశ్వర్లు,మాజీ ఆర్టీసీ డి.ఎం.సుందర్ రావు, డాక్టర్ చెరుకూరి వెంకటేశ్వర్లు, మారం వెంకారెడ్డి, సిపిఐ నాయకులు ప్రకాష్ రావు,సిపిఎం నాయకులు పమిడి వెంకట్రావు పాల్గొన్నారు.